www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 2 ఆగస్టు 2025
5
కాకినాడ

స.హ చట్టంపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమాచార హక్కు చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని ప్రకృతి వ్యవసాయ సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎలియాజర్ అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం సమీపంలోని సమాఖ్య మీటింగ్ హాలులో వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఆర్టిఐ యాక్ట్‌పై నిర్వహించిన అవగాహన సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన సమాచార హక్కు ద్వారా ప్రభుత్వ వ్యవస్థలపై పారదర్శకత పెరుగుతుందన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పనిచేసే ప్రకతి వ్యవసాయ సిబ్బందికి ఆర్‌టిఐ చట్టంపై అవగాహన ఉండటం అత్యంత అవసరమన్నారు.

చిన్నారుల్లో పౌష్టికాహార లోపం

- తగ్గుతున్న బరువు, ఎత్తు
- కొరవడుతున్న ప్రత్యేక శ్రద్ధ
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

పలు అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులను పౌష్టికాహార లోపం వేధిస్తోంది. ప్రభుత్వం పూర్తిస్థాయిలో పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయకపోవడంతో చిన్నారులు వయసుకి తగ్గ బరువు, ఎత్తు లేకపోవడంతో అనారోగ్య సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరచకపోవడంతో ఈ సమస్యలు ఎదుర్కొంటున్న చిన్నారుల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. అధికారుల తీవ్ర నిర్లక్ష్యం వల్ల పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి మారుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

కాకినాడ జిల్లాలో 10 ప్రాజెక్టుల పరిధిలో 1,986 మెయిన్, మినీ అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నాయి. ఈ కేంద్రాల్లో 1.38 లక్షల మంది పిల్లలు, 11,518 మంది బాలింతలు, 13,134 మంది గర్భవతులు ఉన్నారు. సుమారు 3,500 మంది టీచర్లు, వర్కర్లు పని చేస్తున్నారు. గత నెలలో 0 నుంచి 6 సంవత్సరాలు గల 86,064 మంది పిల్లలకు బరువు, ఎత్తు కొలిచారు.

చిన్నారుల బరువు,ఎత్తు కొలుస్తున్న అంగన్‌వాడీలు

పౌష్టికాహార లోపంతో సమస్యలు

అనేకమంది పిల్లలు నేటికీ పౌష్టికాహార లోపంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. అనారోగ్యాలకు గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిల్లల ఆరోగ్యం కోసం అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు కూటమి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా క్షేత్రస్థాయిలో అందుకు భిన్న పరిస్థితులు నెలకొన్నాయనే విమర్శలు ఉన్నాయి. పిల్లల బరువు, ఎత్తు కొలిచే కార్యక్రమమే గ్రోత్ మానిటరింగ్ అంటారు. ప్రతి నెలా అన్ని ప్రాంతాల్లోనూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇది అరకొరగా సాగుతోందనే ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. పౌష్టికాహారం అందించాలంటే తప్పనిసరిగా ఫేస్ యాప్‌లో నమోదు కావాల్సి ఉంది. పలు ప్రాంతాల్లో సాంకేతిక సమస్యలు ఏర్పడుతున్నాయి. అంగన్‌వాడీలు వినియోగిస్తున్న సెల్ ఫోన్లు నాసిరకంగా ఉంటున్నాయి. ప్రభుత్వం వారికి ఫోన్లు సరఫరా చేయడం లేదు. మరోవైపు వర్కర్లకు తీవ్ర పని భారం పెరిగింది. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమం అరకొరగా సాగుతోంది. ఫేస్ యాప్ కారణంగా పూర్తిస్థాయిలో చిన్నారులకు పౌష్టికాహారం అందడం లేదు.

14 వేలకు మందికి పైనే ఎత్తు తక్కువ

జిల్లాలో ఉన్న ఆరేళ్ల లోపు పిల్లల్లో వయస్సుకి తగిన ఎత్తు తక్కువగా ఉన్న పిల్లలు 14,889 (17.55 శాతం) మంది ఉన్నారు. పొడవు తగిన బరువు లేని వారు 4,045 (4.77 శాతం) మంది, వయస్సుకి తగిన బరువు లేని వారు 6,209 (7.32) మంది ఉన్నారు. పౌష్టికాహారం లోపం బారిన పడిన వారందరూ ఇలా బరువు, ఎత్తు తగ్గిపోతుండడం పట్ల తర్వాత ఆందోళన వ్యక్తం అవుతోంది. గర్భం దాల్చినప్పటి నుంచి మాతా, శిశు ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఆచరణలో నిర్లక్ష్యం జరుగుతోంది. పుట్టే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా పుట్టినప్పటికీ సమస్యలు ఉండవు. పౌష్టికాహార లోపం వల్ల పిల్లలు అనేక అనారోగ్య సమస్యలతో పుడుతున్నారు. తల్లులు బలహీనంగా ఉండడం, గర్భస్థ సమయంలో అనారోగ్యానికి గురి కావడం, తక్కువ వయసులో వివాహాలు చేయడం, మహిళల్లో రక్త హీనత పెరగడం, పుట్టే పిల్లలకు కొంతమంది పౌష్టికాహార లోపం వల్ల బరువు తక్కువగా పుడుతున్నారు. ఇలా అనేక కారణాల వలన పిల్లల్లో పౌష్టికాహారం లోపం కనిపిస్తోంది.

అదనపు భారంతో సతమతం

చిన్నారులకు ప్రతి నెలా వారి బరువు, ఎత్తును కొలిచి ఆన్‌లైన్‌లో రికార్డుల్లో నమోదు చేయాలి. ఒక్కో సెంటర్ పరిధిలో సుమారు 100 మంది పిల్లలు ఉంటున్నారు. కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రీస్కూల్ కార్యక్రమాలు, ఇతర అంశాలు ఎప్పటికప్పుడు రోజూ సుమారు 20 వరకు ఫోటోలు తీసి ఐసిడిఎస్ అధికారులకు చేరవేయాలి. బరువు ఎత్తు కొలిచే పరికరాలు పూర్తిస్థాయిలో సక్రమంగా పనిచేయడం లేదు. ప్రభుత్వం వర్కర్లపై అదనపు భారం తగ్గించాలి. పిల్లలకు పౌష్టికాహారం అందించాలి.

- ఇ.చంద్రావతి, జిల్లా కార్యదర్శి, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్.

ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నాం...

బరువు, ఎత్తు తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం. గుర్తించిన పిల్లలకు ప్రత్యేక పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. మేనరికం, జన్యుపరంగా లోపాలతో పాటు కొంతమంది గర్భం ఉండగా పనులకు వెళుతుండడం వల్ల బిడ్డపై ప్రభావం పడుతోంది. పిల్లలకు తల్లి పాలు సక్రమంగా ఇవ్వకపోయినా పౌష్టికాహార లోపం వస్తుంది. బరువు పెరగాలంటే పామాయిల్, గానుగ నూనె, నెయ్యి ఆహార పదార్థాల్లో వేసి పెట్టాలి.

- సిహెచ్.లక్ష్మి, ఐసిడిఎస్ పీడీ

రిజిస్ట్రేషన్ కార్యాలయంలో తనిఖీలు

ప్రజాశక్తి-కాకినాడ

జిల్లా ప్రత్యేకాధికారి జి.వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, కమిషనర్ భావనతో కలిసి శుక్రవారం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఆటో మ్యూటేషన్, రెవెన్యూ వసూలు, రోజువారీ రిజిస్ట్రేషన్ సంఖ్య, రికార్డు రూము, రిజిస్ట్రేషన్ల పురోగతిపై ఆరా తీశారు. దస్త్రాలను పరిశీలించి, జిల్లా రిజిస్ట్రార్ జెఎన్‌యు.జయలక్ష్మిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కక్షిదారులతో మాట్లాడి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో మ్యూటేషన్ ప్రక్రియపై సామాన్య ప్రజలుకు విస్తత అవగాహన కల్పించాలన్నారు. ఈ ప్రక్రియను ప్రజలకు అర్థమయ్యే రీతిలో కరపత్రాలు, బ్రోచర్లు ముద్రించి రిజిస్టార్ కార్యాలయంలో అందుబాటులో ఉంచాలన్నారు.

రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా ప్రత్యేకాధికారి వీరపాండ్యన్

విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన

ప్రజాశక్తి - సామర్లకోట

మూఢనమ్మకాలు, సెల్‌ఫోన్ వినియోగం తదితర అంశాలపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కె.శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్ఐ రమేష్ బాబు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ సెల్ ఫోన్‌కు విద్యార్థులు దూరంగా ఉండి విద్యాభ్యాసంపై దృష్టి పెట్టాలన్నారు. సెల్ ఫోన్ల వల్ల మంచి కంటే చెడునే విద్యార్థులు అధికంగా తెలుసుకుంటున్నారన్నారు. మూఢవిశ్వాసాలకు దూరంగా ఉండి వాస్తవ విషయాలపై దష్టి సారించాలన్నారు.

ప్రభుత్వ వసతి గృహాల్లో సమస్యలపై వినతి

ప్రజాశక్తి - జగ్గంపేట

సంక్షేమ హాస్టళ్లు, గురుకుల విద్యాలయాల సమస్యలపై వైసిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నియోజకవర్గ నాయకులు కాకినాడలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పార్టీ అధినేత జగన్ ఇచ్చిన పిలుపు మేరకు వైసిపి విద్యార్థి విభాగం నాయకులు నాలుగు రోజులు సంక్షేమ హాస్టళ్ల బాట పట్టి ఉడికి ఉడకని అన్నం, కుళ్ళిన కూరగాయలతో కూరలు వండుతున్నట్లు తెలుసుకున్నట్లు వారు పేర్కొన్నారు. అలాగే వసతి గహాల్లో వెంటాడుతున్న పారిశుధ్యం, అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్లను పరిశీలించినట్లు చెప్పారు. ఆ విషయాలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలికి వివరించినట్లు వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉయ్యూరు నాని స్థానిక మీడియాకు తెలిపారు. కలెక్టర్‌కు, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావుకు వినతి పత్రాలను అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాన్ వెస్లీ, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు నకిరెడ్డి సుధాకర్, జగ్గంపేట మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు మండపాక రవికుమార్, పార్టీ మండల అధ్యక్షులు రావుల గణేష్ రాజా, టౌన్ అధ్యక్షుడు కాపవరపు ప్రసాద్ పాల్గొన్నారు.

డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేస్తున్న వైసిపి నేతలు

భవన నిర్మాణ కార్మికులకు ఘన సన్మానం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

స్థానిక లింగంపర్తి రోడ్ సిఐటియు కార్యాలయంలో సీనియర్ భవన నిర్మాణ కార్మికులు పెమ్మాడ కొండబాబు సహచరులను, శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు ఏలేశ్వరం పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ డివివి.సత్యనారాయణ మాట్లాడుతూ రేయనకా పగలనకా కష్టించి పని చేసే భవన నిర్మాణ కార్మికులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కొండబాబు భవన నిర్మాణంలో మెలకువలను నేర్చుకోవడమే కాక కార్మికులకు నేర్పి వారిని వృద్ధి లోకి తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి నాగేశ్వరరావు, గుండుబిల్లి చక్రం, వమ్మి సతీష్, అడపా శివప్రసాద్, కరెడ్ల కాశీ విశ్వనాథం, కంద శ్రీనివాస్, గవరసాని సత్తిబాబు, దేగల త్రిమూర్తులు, రెడ్డి శ్రీనివాస్ ఉన్నారు.

హోం మంత్రి అనిత హుందాగా వ్యవహరించాలి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

హోమ్ మంత్రి అనిత వైసిపి అధినేత జగన్‌పై చవకబారు వ్యాఖ్యలు మాని హుందాగా వ్యవహరిస్తే మంచిదని రాష్ట్ర వైసిపి మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి హితవు పలికారు. తాను ఒక బాధ్యత కలిగిన మంత్రి పదవిలో ఉన్నాననే సంగతిని విస్మరించి ఒక సాధారణ కార్యకర్తలా మాట్లాడుతూ తన పదవికి ఉన్న హుందాతనాన్ని పోలీసు శాఖ గౌరవాన్ని పూర్తిగా దిగజారిస్తున్నారని విమర్శించారు. హోమ్ మంత్రిగా బాధితులకు అండగా ఉండాల్సింది పోయి దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారికి అండగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం జగన్, ఆయన కుటుంబ సభ్యులను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్, మహిళల రక్షణకు ఎటువంటి కృషీ చేయడం లేదన్నారు.

నిలకడగా ముద్రగడ ఆరోగ్యం

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

మాజీ మంత్రి, వైసిపి పిఎసి సభ్యుడు ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన కుమారుడు వీర్రాఘవరావు తెలిపారు. వైద్యుల సూచనల మేరకు హైదరాబాదులో వారి పర్యవేక్షణలో ఉన్నారని, ముద్రగడ పద్మనాభం వద్దకు ఎవరినీ వెళ్లవద్దని వీర్రాఘవరావు కోరారు. ఆయన కొన్ని రోజుల పాటు ఐసోలేషన్‌లో ఉంచమన్నారని, ఎవరూ హైదరాబాదు రావద్దని, త్వరలోనే ముద్రగడ సంపూర్ణ ఆరోగ్యంతో కిర్లంపూడి వస్తారని ఆయన తెలిపారు.

కార్టూ'నిజం'


మళ్లీ ముంచిన గూగుల్ మ్యాప్స్

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును తక్షణం ఆపండి

వినియోగదారుల అనుమతి లేకుండా వేస్తున్న స్మార్ట్ మీటర్లను తక్షణం ఆపాలని సిపిఎం ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం పలుచోట్ల స్మార్ట్ మీటర్ల అనర్థాలపై ప్రచారం చేశారు.

ప్రజాశక్తి- యంత్రాంగం

పెద్దాపురం ప్రజా వేదిక ఆధ్వర్యంలో స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో సిరపరపు శ్రీనివాస్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు మాట్లాడారు. ఇప్పటికే స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసిన ఇల్లు, షాపుల యజమానులు అధిక బిల్లులు చూసి ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ నెల 5న స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. వినియోగదారుల సంఘం అధ్యక్షుడు బళ్లమూడి సూర్యనారాయణమూర్తి, టైలర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రత్నం, అల్లాడ రఘు, రాఘవ, రమణ, సూర్యనారాయణ, మండవిల్లి భాస్కరరావు, గూనూరు వెంకటరమణ, చింతల సత్యనారాయణ, గడిగట్ల సత్తిబాబు, యాసలపు రమేష్, నీలపాల సూరిబాబు, రొంగల వీర్రాజు, దారపురెడ్డి కష్ణ, రొంగల అరుణ్ కుమార్, చల్లా విశ్వనాథం పాల్గొన్నారు.

పెద్దాపురం రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు

తాళ్లరేవు మండల ప్రజా వేదిక కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు ఈ నెల 5న నిర్వహించే ధర్నాలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు.

తాళ్లరేవులో ప్రచారం చేస్తున్న ఈశ్వరరావు

తాళ్లరేవు, నీలపల్లి, జార్జిపేట గ్రామాలలో వివిధ సంఘాల సమావేశాలలో కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుప్పి అదృష్టదీపుడు, నేరేడుమిల్లి త్రిమూర్తులు, బీర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పిఠాపురం పట్టణంలోని స్థానిక 29, 30వ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద నుంచి చర్చి సెంటర్ వరకు ర్యాలీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ కుంచే చిన్న, కోనేటి రాజు మాట్లాడారు. సిపిఎం నాయకులు కె.నాగేశ్వరరావు, మణి, సూర్యనారాయణ, జి.వీరబాబు, విశ్వనాథం, శ్రీను, అప్పన్న, అప్పారావు, టి.రమణ, వై.రాజు, డి.సత్యనారాయణ, స్టాలిన్, పి.సూర్య ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య ఫోరెన్సిక్ మ్యాగజైన్ విడుదల

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ ఫోరెన్సిక్ కళాశాల భారతదేశపు తొలి ఫోరెన్సిక్ సైన్స్ మ్యాగజైన్ 'ఫోరెన్సిక్స్' 7వ సంచికను ఎఎస్‌పి దేవరాజ్ పాటిల్ ద్వారా విడుదల చేసినట్టు ఫోరెన్సిక్ కళాశాల ప్రిన్సిపల్, మ్యాగజైన్ చీఫ్ ఎడిటర్ విలాస్ అనిల్ చవాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎఎస్‌పి దేవరాజ్ పాటిల్ మాట్లాడుతూ మేగజైన్ రూపొందించడం అంటే ఎంతో సాహసంతో కూడుకున్న ప్రక్రియ అన్నారు. ఎంతో నైపుణ్యం, నేర్పు, సబ్జెక్టుపై సంపూర్ణ అవగాహన ఉండాలన్నారు. విద్యార్థులకు మాత్రమే కాక సంబంధిత విభాగం అధికారులు, ఉపాధ్యాయులు సైతం తెలుసుకోదగ్గ విషయాలు మ్యాగజైన్‌లో పొందుపర్చడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ తుషార్, కెసి, సిఐ వి.కృష్ణ పాల్గొన్నారు.

మ్యాగజైన్ విడుదల చేస్తున్న ఎఎస్‌పి పాటిల్

ఘనంగా వైస్ చైర్మన్ సాయి ప్రసాద్ పుట్టినరోజు

ప్రజాశక్తి -పెద్దాపురం

పెద్దాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గోలి వారి వీధిలోని ఆయన స్వగృహంలో నిర్వహించిన ఈ వేడుకల్లో వైసిపి ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ సెంటర్లోని అంబేద్కర్ భవనంలో రోటరీ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో వైస్ చైర్మన్ సాయి ప్రసాద్‌తో పాటు 46 మంది రక్తదానం చేశారు. శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 221 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 48 మందిని ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. మందులు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తాళ్లూరి శేఖర్, డాక్టర్ రేణుక, రోటరీ ప్రతినిధులు కటవర్తి సత్యనారాయణ, తుమ్మల దొరబాబు, చిన్ని, చౌదరి, గంగాధరుడు, కౌన్సిలర్లు త్సలికి సత్యభాస్కరరావు, ఆరెళ్ల వీరరాఘవ, విడదాసరి రాజా, విజ్జపు రాజశేఖర్, ఆకుల కృష్ణబాపూజీ, కొట్టి కిషోర్ పవన్, కట్టా రాజబాబు, పెంటకోట సత్తిబాబు, గోకేడ అప్పారావు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరంలో పాల్గొన్న సాయి ప్రసాద్

ఎస్ఎఫ్ఐ ప్లీనరీని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-తాళ్లరేవు, కరప

ఈ నెల 3, 4 తేదీల్లో కాకినాడలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీని జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు పిలుపునిచ్చారు. తాళ్లరేవు జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ నాయకులు ప్లీనరీ సమావేశాల ప్రచార పోస్టర్‌ను కళాశాల ప్రతినిధులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా గంగా సూరిబాబు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటం నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలను కాకినాడలో నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, నూతన జాతీయ విద్యా విధానాన్ని దేశంలో రాష్ట్రంలో అమలు చేయడం వల్ల విద్య మొత్తం కేంద్రీకరణ, కాషాయకరణ, ప్రైవేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. ఈ ప్లీనరీలో జిల్లా వ్యాప్తంగా విద్యా రంగ పరిరక్షణ కోసం ఎస్ఎఫ్ఐ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంధ్యారాణి, అపర్ణ, నాగదుర్గ, భార్గవి, సూర్యసత్య, సూర్య భవాని, అంజిబాబు, శ్రీవరుణ్ పాల్గొన్నారు.

కరప వేళంగి జూనియర్ కళాశాల ఆవరణలో ఎస్ఎఫ్ఐ నాయకులు పోస్టర్ విడుదల చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కళాశాల నాయకులు వీరేంద్ర, కుమార్, శివ రాము, మహేష్, దేవిక లక్ష్మి, మేఘన, దుర్గా ఆదిత్య పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు

అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికీ సామాజిక పింఛన్లు అందిస్తున్నట్టు అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపరు. శుక్రవారం జిల్లావ్యాప్తంగా ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ జిల్లా ప్రత్యేకాధికారి జి.వీరపాండ్యన్ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, కాకినాడ కమిషనర్ భావన, ట్రైనీ కలెక్టర్ మనీషా స్థానిక 49వ వార్డులో నూతనంగా మంజూరైన స్పౌజు పింఛన్లు, వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చశారు. ప్రత్యేకాధికారి వీరపాండ్యన్ మాట్లాడుతూ ఆగస్టు నెలలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా దాదాపు లక్ష మందికి వితంతు పింఛన్లను మంజూరు చేసినట్టు తెలిపారు. డిఎంహెచ్ఒ డాక్టర్ జె.నరసింహా నాయక్, అదనపు కమిషనర్ కెటి.సుధాకర్ పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ పండూరులో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.

పెద్దాపురం మండల పరిధిలోని 23 గ్రామాల్లో శుక్రవారం 91.19 శాతం పింఛన్ల సొమ్ము పంపిణీ చేసినట్టు ఎంపిడిఒ డి.శ్రీలలిత తెలిపారు.

గండేపల్లిలో పంచాయతీ కార్యదర్శి ఫణీంద్ర కుమార్ సచివాలయ సిబ్బందితో పొలాల్లో పని చేసే కూలీలకు సైతం అక్కడికి వెళ్లి పింఛన్లు అందజేశారు. ఎంపిడిఒ కె.చంద్రరావు మల్లేపల్లి, తాళ్లూరు, ఉప్పలపాడు, జెడ్.రాగంపేట లో పింఛన్ల పంపిణీని పర్యవేక్షించారు.


కాకినాడలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రత్యేకాధికారి

సామర్లకోట ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప హుస్సేన్‌పురంలో పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఎంపిడిఒ కాదా హిమామహేశ్వరి, ఎపిఎం జగదీశ్వరి, కూటమి నాయకులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బలుసు వాసు, వల్లూరి దొరబాబు, నిమ్మకాయల కిరణ్, చల్లా బుజ్జి, తోటకూర శ్రీనివాస్, ముసిరెడ్డి శ్రీరాములు, సర్పంచ్ చీకట్ల వెంకటేష్, గోలి వెంకట అప్పారావు చౌదరి పాల్గొన్నారు.

పిఠాపురంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంఎల్‌సి నాగబాబు

పిఠాపురం జగ్గయ్య చెరువు ప్రాంతంలో నూతన పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్‌సి కె.నాగబాబు పాల్గొన్నారు. నూతనంగా 11 మందికి ఆయన పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలనూ ఆదుకుంటోందన్నారు. గత ప్రభుత్వంలో వితంతువులకు పెన్షన్ సక్రమంగా ఇవ్వలేదని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే వితంతువులకు పెన్షన్లు తక్షణం వచ్చే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మాజీ ఎంఎల్ఎ పెండెం దొరబాబు, పాడా పీడీ సత్యనారాయణ, మురాలశెట్టి సునీల్, డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్, ఊట నాని బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవి సూర్యప్రకాష్, కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ చెల్లుబోయిన ప్రమీల నాగేశ్వరరావు, చల్లా లక్ష్మి, చెల్లుబోయిన సతీష్, లాజర్ బాబు, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, పిల్లా శివశంకర్, నక్క బద్రి, బిఎన్.రాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఇఒ రమేష్

ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించాలి

ప్రజాశక్తి - సామర్లకోట

విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని డిఇఒ పి.రమేష్ సూచించారు. స్థానిక మేరీ ఇమ్మాక్యులేట్ హైస్కూల్లో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలల ప్రాధాన్యతను గుర్తించి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని స్పష్టం చేశారు. విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధికి ఉపాధ్యాయులు సమర్థవంతమైన బోధన నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థీ తన తరగతికి తగినంతగా చదవడం, రాయడం నేర్చుకోవడం, గణిత విషయాలలో ఎక్కాలు నేర్చుకోవడం తప్పనిసరిగా ఉండాలన్నారు. సెప్టెంబర్ 30వ తేదీ నాటికి విద్యార్థులందరూ ఈ కౌశల్యాలలో నైపుణ్యం పొందేలా చూడాలని సూచించారు. ఆ తర్వాత కూడా వెనుకబడి ఉన్న పాఠశాలలను స్వయంగా సందర్శిస్తానని తెలిపారు. పిల్లల చేతిరాతపై ప్రత్యేక దష్టి పెట్టాలని. ఈ కార్యక్రమంలో డిసిబి సెక్రటరీ వెంకట్రావు, ఎంఇఒ వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వివాహిత అదృశ్యం

ప్రజాశక్తి - సీతానగరం

వివాహిత అదృశ్యంపై సీతానగరం పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. బొబ్బిలంక గ్రామానికి చెందిన వివాహిత శుక్రవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఈ విషయంపై ఆమె భర్త సోడదాసి సీతారామరాజు బొబ్బిలంక గ్రామం, ప్రభాకర్ నగర్‌కు చెందిన సమతం దుర్గా ప్రసాద్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ సీతానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు.

మహిళను కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళ ప్రాణాలను పోలీసులు కాపాడారు. ఈ ఘటన ధవళేశ్వరంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఒక మహిళ ఆత్మహత్య చేసుకునేందుకు ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్‌కి వచ్చింది. ఆమెను గమనించిన స్థానికులు వెంటనే 112కు సమాచారం ఇచ్చారు. వెంటనే ధవళేశ్వరం సిఐ స్పందించారు. ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జివి.నరసయ్య, కానిస్టేబుల్ టి.సాంబశివరావులను ఘటనా స్థలానికి పంపారు. మహిళను గుర్తించి వారు ఆత్మహత్యా ప్రయత్నాన్ని అడ్డుకొన్నారు. మహిళను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి కౌన్సిలింగ్ ఇచ్చారు. బంధువులకు సమాచారం అందించి వారితో పంపించారు. ఈ సందర్భంగా ధవళేశ్వరం పోలీసులను, కంట్రోల్ రూమ్ సిబ్బందిని ఎస్‌పి అభినందించారు. .

ట్యాంకర్ బోల్తా

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని బై పాస్ రోడ్డులో గురువారం రాత్రి నాప్తాల్ ట్యాంకర్ బోల్తా పడింది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు నగర పంచాయతి పరిధిలోని బైపాస్ రోడ్డు దొమ్మేటి వాటి పాలెం మలుపు వద్ద గురువారం అర్ధరాత్రి సమయంలో కొచ్చిన్ నుంచి కలకత్తా వెళుతున్న నాప్తాల్ లోడు తో వెళ్తున్న ట్యాంకర్ ప్రమాదానికి గురై రోడ్డు పక్కన ఉన్న లోయలో బోల్తా పడింది. సుమారు 15 వేల లీటర్ల లోడుతో ఉన్న ఈ ట్యాంకర్ లో అత్యంత ప్రమాదకరమైన పేలుడు లిక్విడ్ ఉండటంతో అప్రమత్తమైన హైవే పెట్రోలింగ్ పోలీసులు స్థానిక పోలీసు స్టేషన్‌కు, అగ్నిమాపక కేంద్రం అధికారులకు సమాచారమిచ్చి హుటాహుటిన ప్రమాదం సంభవించకుండా సమీప ప్రాంతాల్లో సుమారు 100 మీటర్ల పరిధిలో గ్రామస్తులను అప్రమత్తం చేసి, వారి ఇళ్ల నుండి ఖాళీ చేయించి ప్రమాదం సంభవించకుండా తగు జాగ్రత్తలు చేపట్టారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలంలో ఉండి పరిస్థితిని సమీక్షించారు.

ప్రమాదంలో వృద్ధునికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-కాజులూరు

గొల్లపాలెంలో శుక్రవారం రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు కాలా సత్యనారాయణకు తీవ్ర గాయాలయ్యాయి. తణుకువాడ గ్రామానికి చెందిన సత్యనారాయణ హైదరాబాదులో నివాసం ఉంటున్నాడు. గత నెల పింఛన్ తీసుకోకపోవడంతో గురువారం హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి చేరుకున్నాడు. ఉదయం పింఛన్ తీసుకుని తణుకువాడ నుండి గొల్లపాలెం బైకుపై మరో బైకుపై వస్తున్న యువకుడు సత్యనారాయణను బలంగా ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. యువకుడు అతి వేగంగా కాకినాడ వైపు వెళ్లడంతో పూర్తి స్థాయిలో గుర్తించలేదని స్థానిక యువకులు తెలిపారు తీవ్రంగా గాయపడ్డ సత్యనారాయణను గొల్లపాలెం పోలీసులు స్థానిక యువకులు అంబులెన్స్‌లో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్ఐ మోహన్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పారిపోయిన బాలుని అప్పగింత

ప్రజాశక్తి- తాళ్లరేవు

ఇంటి నుంచి పారిపోయిన బాలుని చాకచక్యంగా కొన్ని గంటల్లోనే పట్టుకుని పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు మండలంలోని జార్జిపేటకు చెందిన మందపల్లి వీరమ్మ మనవడు శ్రీరామ్ నీలపల్లి హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. శ్రీరామ్ కనిపించడం లేదని గురువారం ఆమె కోరంగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు జిల్లా అంతా సమాచారం ఇచ్చి విచారణ చేపట్టారు. రాజమండ్రిలో బాలుని గుర్తించి తీసుకువచ్చి తల్లితండ్రులకు అప్పగించారు. ఫిర్యాదు ఇచ్చిన కొన్ని గంటల్లోనే తమ బిడ్డను తీసుకువచ్చిన పోలీసులకు బాలుడి తల్లిదండ్రులు, బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

సైబర్ నేరాలపై ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో అవగాహన

ప్రజాశక్తి - జగ్గంపేట

సైబర్ నేరాలు, రుణ యాప్‌లపై ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద పోలీసులు శుక్రవారం ప్రయాణికులకు అవగాహన కలిగించారు. ఎస్ఐ రఘునాథరావు ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, నేరగాళ్లు ఏ విధంగా ట్రాప్ చేస్తారు అనే విషయాలను వీడియో ద్వారా ప్రయాణికులకు చూపించారు. బైకులపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించకుంటే కలిగే అనర్థాలను వీడియో ద్వారా తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

అన్న క్యాంటీన్లలో నాణ్యత పాటించాలి

ప్రజాశక్తి - సామర్లకోట

పేద ప్రజలకు ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నడిపిస్తున్న అన్న క్యాంటీన్లో ఆహార పదార్థాలు నాణ్యతగాను, క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటా చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒ కె.శ్రీరమణ ఆదేశించారు. శుక్రవారం అన్న క్యాంటీన్‌ను మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్యతో కలిసి ఆర్‌డిఒ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంటీన్లలో పరిశుభ్రత, భోజన పదార్థాల నాణ్యత, వచ్చే ప్రజలకు అవసరమైన ఏర్పాట్లు తదితర అంశాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంటీన్లలో పరిశుభ్రత లోపాన్ని ఆమె గమనించారు. క్యాంటీన్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ఆహార పదార్థాలు రుచిగా ఉండేలా నాణ్యతను పాటించాలని ఆమె హెచ్చరించారు.

యానాం వార్తలు

తల్లిపాలకు ప్రాధాన్యతను ఇవ్వాలి

ప్రజాశక్తి - యానాం

పుట్టిన పిల్లలకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వ ఆసుపత్రి డిడి టి రవిశంకర్ అన్నారు. ప్రపంచ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్ సందర్భంగా ఎఎన్ఎం, ఆశా వర్కర్లకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్ఎఒ మునిస్వామి ప్రారంభించి, పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆగస్టు ఒకటి నుండి ఏడు వరకు ఆయా సబ్ సెంటర్లలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. తల్లిపాల ప్రాధాన్యతపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ పివి.శిరీష, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

గిరియంపేట ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాల కరువు...

ప్రజాశక్తి - యానాం

స్థానిక గిరియంపేట పెరుగుంతలైవర్ కామరాజర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్థాని దినేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అత్యధికంగా 490 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో గత మూడు నెలలుగా మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని త్వరగా వాటిని మరమ్మతులు చేయించాలని హెచ్ఎంను కోరారు. త్వరితగతిన సోషల్ టీచర్‌ను నియమించాలన్నారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెల్లం చిన్న, చెక్కల అరుణ్ కుమార్, గణేష్, సింహాద్రి, తిరుమణి అశోక్, దుర్గా మల్లేశ్వరరావు, బన్నీ పాల్గొన్నారు.

నవోదయలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక నవోదయ విద్యాలయలో 11వ తరగతిలో ఖాళీగా ఉన్న హిస్టరీ, ఎకనామిక్స్, జియోగ్రఫీలో అడ్మిషన్ల కోసం అర్హులైన వారు ఈ నెల 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ బి.సీతాలక్ష్మి తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో 50 శాతం పైగా మార్కులతో ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. స్థానిక పిఎం జవహర్ నవోదయ విద్యాలయంలో ఈరోజు నుండి దరఖాస్తు ఫారాలు లభిస్తాయన్నారు. ఈ నెల 7 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన

ప్రజాశక్తి- కాకినాడ రూరల్

యువతకు ఉపాధి కల్పిస్తూ రైతులు ఆధునిక పరికరాలతో వ్యవసాయం చేసే విధంగా సిఎం చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ తెలిపారు. పండురులో వ్యవసాయ శాఖ సహకారంతో కొనుగోలు చేసిన వ్యవసాయ డ్రోన్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక పరికరాలు వినియోగిస్తూ సాగులో వృద్ధి సాధించేందుకు కృషి చేయాలన్నారు. తిమ్మాపురం యూనియన్ బ్యాంక్ సహకారంతో ఈ డ్రోన్ కొనుగోలు చేసినట్టు తెలిపారు.

నేడు అన్నదాత సుఖీభవ ప్రారంభం

ప్రజాశక్తి-పెద్దాపురం

ఈ నెల 2న సిఎం చంద్రబాబు అన్నదాత సుఖీభవ ప్రారంభం లైవ్ టెలికాస్ట్ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నదాత సుఖీభవ ప్రారంభోత్సవంలో పాల్గొంటారని వ్యవసాయాధికారి కె.సంజయ్ కుమార్ తెలిపారు. ముఖ్యఅతిథిగా డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు పాల్గొంటారన్నారు. ఈ ప్రారంభం కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

విద్యార్థులకు ఛైర్మన్ రోహిత్ పరామర్శ

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం వేద పాఠశాలలో అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న విద్యార్థులను శుక్రవారం దేవస్థానం ఛైర్మన్ రోహిత్ పరామర్శించారు. వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

శానిటేషన్ పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

తాటిపర్తిలో పరిశుభ్రతా పనులను శుక్రవారం డిప్యూటీ ఎంపిడిఒ జివి.శేఖర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ పరిధిలోని అన్ని వీధుల్లో చెత్త తొలగింపును, సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి తడి- పొడి చెత్త సేకరణను పరిశీలించారు. అనంతరం ఆయన పంచాయతీ సిబ్బందికి పచ్చదనం పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వై.మనోజ్ సాయి తేజ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ప్రజాశక్తి-కిర్లంపూడి

కిర్లంపూడిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనంలా మిగతా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.శ్రీకాంత్ అన్నారు. శనివారం పాఠశాలలో భోజనాన్ని ఎస్ఎఫ్ఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఆ పాఠశాలలో భోజనం ఉన్న రీతి పిఠాపురం పరిసర ప్రాంత ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అందజేసే భోజనం ఎందుకు ఉండడం లేదని ప్రశ్నించారు. విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భోజన వసతులు కేవలం ఒక పనిలా కాక బాధ్యతగా చేస్తున్న వారిని ప్రభుత్వం గుర్తించి వారికి మరింత సానుకూలంగా భోజనశాలలు అందుకు తగిన వసతులు ఏర్పాటు చేయలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధు, మణికంఠ, నరసింహ నవనీత్, ఆనంద్, తేజ, కళ్యాణ్, మోహన్, సతీష్ మనోజ్ పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పాల్గొన్న సిబ్బంది

కళ్లపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

అన్ని అవయవాల్లో కళ్లు ముఖ్యమని, అటువంటి కళ్లపై శ్రద్ధ వహించి ప్రతి ఒక్కరూ కళ్ళను కాపాడుకోవాలని జూనియర్ కళాశాల అధినేత ఇనకోటి గంగాధర్ అన్నారు. స్థానిక అఖిల్ జూనియర్ కళాశాల ఆవరణలో డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి అనుబంధ సంస్థ సత్య ఐ కేర్ ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గంగాధర్ ప్రారంభించారు. సుమారు 600 మంది విద్యార్థులకు ఐ కేర్ సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అట్టహాసంగా హాకీ ఛాంపియన్‌షిప్ ప్రారంభం

ప్రజాశక్తి-కాకినాడ

ఛాంపియన్‌షిప్ టోర్నీలో తలపడుతున్న క్రీడాకారులు

5వ హాకీ ఇండియా జూనియర్ మహిళల జాతీయ ఛాంపియన్‌షిప్-2025 పోటీలు కాకినాడ స్పోర్ట్స్ గ్రౌండ్ వేదికగా శుక్రవారం అట్టహాసంగా ప్రారంభం అయ్యింది. జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, ఎస్‌పి జి.బిందుమాధవ్, ఎంఎల్‌సిలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి ముఖ్య అతిథులుగాను, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, అడిషనల్ ఎస్‌పి మానిష్ పాటిల్ దేవరాజ్, అసిస్టెంట్ కలెక్టర్ మానీషా, డిఎఫ్ఒ ఎ.రవీంద్రనాథ్ రెడ్డి, హాకీ ట్రిపుల్ ఒలింపియన్ ఆశాంత్ర లాక్రా, ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత సత్య గీత, హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బి.చాణుక్య రాజు, పిఠాపురం జనసేనా ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసు తదితరులు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో తొలుత క్రీడా మైదానంలోని హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం హాకీ పోటీల ప్రారంభోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ జాతీయ పతాకాన్ని, హాకీ ఇండియా పతాకాన్ని హాకీ ట్రిపుల్ ఒలింపియన్ ఆశంత్రా లాక్రా రాష్ట్ర పతాకాన్ని కాకినాడ రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ ఆవిష్కరించారు. వివిధ రాష్ట్రాల నుంచి ఈ క్రీడల్లో పాల్గొనేందుకు ఇప్పటివరకు వచ్చిన 18 హాకీ జట్లతో ఘనంగా మార్చ్ పాస్ట్ పెరేడ్ జరిగింది. ఆతిథ్యం ఇస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా జట్టు క్రీడాకారిణి లక్ష్మి ప్రసన్న క్రీడా స్ఫూర్తితో టోర్నమెంట్‌ను విజయవంతం చేస్తామని పాల్గొన్న అన్ని జట్లు చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తగిలి 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళల జాతీయ ఛాంపియన్‌షిప్ -2025ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించి బెలూన్లను ఎగురవేసారు.

తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యం

జిల్లాలోని పలుచోట్ల శుక్రవారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని తల్లులు, గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి -యంత్రాంగం

జగ్గంపేట తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యమని సిడిపిఒ ఎం.పూర్ణిమ పేర్కొన్నారు. మండల కేంద్రమైన జగ్గంపేట, మన్యంవారిపాలెంలో ఈ కార్యక్రమాల్లో సిడిపిఒ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను గురించి వివరించారు. ముర్రుపాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయని, ఇన్‌ఫెక్షన్‌లను నివారిస్తుందని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్లు అమ్మాజీ, సునీత, ఎంఎల్‌హెచ్‌పి, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

సామర్లకోట సిడిపిఒ జి.ఉష ఆధ్వర్యంలో సామర్లకోట అమ్మాణమ్మ అపార్ట్‌మెంట్ ప్రాంతంలో వారోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ఎన్.ఉమాదేవి, ఎఎన్ఎం హైమిష, అంగన్‌వాడీలు బాలప్రభ, వరలక్ష్మి, అరుణ పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ పెనుమర్తిలో సూపర్‌వైజర్ డి.మణి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఎఎన్ఎం స్వప్న, ఎంఎల్‌పిహెచ్ సునీత, అంగన్‌వాడీ కార్యకర్తలు బి.రత్నం, కె.చక్రపాణి పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి - అమలాపురం

అల్లవరం మండలం గోడి గ్రామంలో ఉన్న అంబేద్కర్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలుర, బాలికల పాఠశాలల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా దళిత ఐక్యవేదిక, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి, సంఘం దళిత బహుజన మహిళా శక్తి, సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురుకులాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని పారిశుధ్యాన్ని మెరుగుపరిచి విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. జిల్లా దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం గోడి గ్రామంలో ఉన్న రెండు గురుకుల పాఠశాలలను నాయకులు సందర్శించి విద్యార్థులను, అధ్యాపకులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనాలు చేసి నాణ్యతను పరిశీలించారు దళిత ఐక్యవేదిక అధ్యక్షులు డి.బి.లోక్ ప్రధాన కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, డిబిఎంఎస్ కన్వీనర్ కొంకి రాజామణి మాట్లాడుతూ గురుకులాలలో చదువుతున్న పేద దళిత విద్యార్థుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉంటున్నాయని విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంలో విఫలమవుతున్నాయని ఆరోపించారు. గోడి గురుకులాలలో కిటికీలకు దోమల మెస్ లేకపోవడంతో నిత్యం దోమల బెడదతో విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారన్నారు. రెండు గురుకులాలకు రెగ్యులర్ ప్రిన్సిపల్స్ లేకపోవడం పర్యవేక్షణ లోపంగా ఉందని తెలిపారు.

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

ఆత్రేయపురం : రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం రాజ్యమేలుతుందని అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి అధికార ప్రతినిధి కప్పల శ్రీధర్ విమర్శించారు. శుక్రవారం ఆత్రేయపురం మాజీ జడ్‌పిటిసి సభ్యుడు చిలుకూరి రామకృష్ణంరాజు ఇంటి వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 21న పేరవరం గ్రామంలో వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు

గ్రీన్ మ్యాట్ అందజేత

ప్రజాశక్తి-కడియం

వికలాంగ పిల్లలకు ఆరోగ్యంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగుకు భవిత కేంద్రాలు భరోసాగా నిలుస్తున్నాయని టివిసి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ తాడాల విష్ణుచక్రవర్తి అన్నారు. కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని భవిత కేంద్రం పిల్లలకు అవసరమైన 15 వేల రూపాయల విలువైన గ్రీన్ మ్యాట్‌ను ఆయన శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిత కేంద్రంలోని పిల్లలకు ఏ అవసరం ఉన్నా తాను సహకరిస్తానని తెలిపారు. హెచ్ఎం టి.సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాలకు రాలేని వికలాంగ పిల్లల కోసం ఉపాధ్యాయులు ప్రతి శనివారం వారి ఇంటి వద్దకే వెళ్లి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఇఆపిలు ఎన్.కృష్ణవేణి, ఎం.లోవకుమారి పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - నిడదవోలు

సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు ప్రెసిడెంట్ మీసాల శివరామ హరిప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. కాటకోటేశ్వరం వాస్తవ్యులు రోటరీ క్లబ్ ట్రెజరర్ గుంటిపల్లి సత్యసాయి, లావణ్య దంపతుల పెళ్ళిరోజు, వారి కుమార్తె షణ్ముఖి పుట్టిన రోజును పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. వారి కుమారుడు గుంటిపల్లి డక్టర్ ఆసుపత్రిలోని రోగులకు వారి సహాయకులకు పౌష్టిక ఆహారం అందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు సెక్రటరీ దారపురెడ్డి శ్రీరామప్రతాప్, ట్రెజరర్ గుంటిపల్లి సత్యసాయి, సీనియర్ రొటేరియన్స్ ఈరిశెట్టి రాజగోపాలస్వామి, ఎండి ఫయాజ్, శ్రీ సత్య సాయి నిత్యాన్నదాన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగాలకు ముగ్గురు ఎంపిక

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

పోలీస్ కానిస్టేబుల్ (సివిల్) ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో మండలానికి చెందిన ముగ్గురు పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. చల్లపల్లి పంచాయతీ చింతల చెరువు కు చెందిన జనిపల్లి శాంతిశ్రీ, గోపవరానికి చెందిన అంబటి భాగ్యలక్ష్మి,చల్లపల్లి పంచాయతీ ఊర పేటకు చెందిన జంగా గౌతం పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు LIC-HFL రాజమండ్రి శాఖ ఇచ్చిన సంజాయిషి ప్రకారం ఏవన్మందికి తెలియజేయునది ఏమనగా ఈదిగువ షెడ్యూలు ఆస్తిపై హౌసింగ్ లోన్ నిమిత్తం శ్రీ కవల సుదీర్‌గారు మా క్లయింట్ వద్ద దరఖాస్తు చేసి యున్నారు. సదరు ఆస్తి కొనుగోలు నిమిత్తం పడాల నాగ సూర్య ప్రకాష్ గారి వద్దనుండి విక్రయ అగ్రిమెంట్ **ది.25-07-2025న** పొందియున్నారు. పడాల నాగ సూర్య ప్రకాష్ వారి యొక్క లింక్ దస్తావేజు 4375/1979 ది.15-07-1979 SRO రాజమండ్రి నెంబరు గల దస్తావేజు పోయినది అని సదరు దస్తావేజు గురించి రాజమండ్రి ప్రకాష్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కంప్లేంట్ ఇచ్చి NOT TRACED సర్టిఫికేట్ 28-07-2025 వ తేదిన పొందియున్నారు. కనుక ఈదిగువ ఆస్తిపై ఏవరికైన అభ్యంతరములు ఉన్న యెడల 7రోజులలో లిఖిత పూర్వకంగా ఈ క్రింది అడ్రస్‌కి తెలియపర్చవలెను.

షెడ్యూలు

తూర్పుగోదావరిజిల్లా రాజమండ్రి సబ్‌రిజిస్ట్రార్ వారి ఆఫీసులో చేరిన రాజమండ్రి నారాయణపురం డోర్‌నెం. 73-9-2/5B RS.No. 238/1,2, ప్లాట్‌నెం.49 పశ్చిమ వైపు గ ల 245 చదరపు గజముల స్థలం నకు హద్దులు

తూర్పు : యస్.అనురాధ గారి స్థలం 72 అడుగులు **దక్షిణం :** రోడ్డు 30.75 అడుగులు
పడమర : ప్లాట్ నెం.48 స్థలం 72 అడుగులు
ఉత్తరం : ప్లాట్ నెం. 50 స్థలం 30.75 అడుగులు

P.N.V.S.సురేంద్రరెడ్డి
అడ్వకేట్, ఇన్నీస్‌పేట
రాజమండ్రి — రాజమండ్రి
01-08-2025 సెల్.9848570002

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో

I.A. No. 127/2023
O.S. No. 856/2023

Between:
Kada Gangaraju ***...Petitioner/ Plaintiff***
AND
Mangam Annavaram ***...Respondent/ Defendant***

Respondent:
Mangam Annavaram,
W/o. Maniyya, D.No. 2-5,
Raghavendra Nagar, Yendapalli,
U.Kothapalli Mandal.

యిందలి పై నెంబరు పిటిషన్ గ్రంధమున మహారాజశ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేయించియున్నప్పటికిన్నీ ఉద్దేశ్యపూర్వ కముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు ది. **12-8-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మహారాజశ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరు కావలయును. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

N.S.R.N.CHOWDARY
P.MANGADEVI
Advocates, Kakinada
Cell: 9848222565

CHANGE OF NAME

My Old Name is MUHAMMAD ABDUS SAMI, S/o. Puvvada Veerabhadra Rao. My changed name is **PUVVADA KESAVA SATEESH,** S/o. Puvvada Veerabhadra Rao. Since today onwards. Iam calling as **PUVVADA VEERABHADRA RAO.**

MUHAMMAD ABDUS SAMI
D.No. 2-14, Peda Bhimpalli Village
Indukuru Gram Panchayathi
Devipatnam Mandal
A.S.R.District
Cell: 94941 55313

మార్కులిస్టులు పోయినవి

తూర్పుగోదావరిజిల్లా కొవ్వూరు మండలం పశివేదల గ్రామానికి చెందిన దున్నా వెంకటరావు S/o.ఇశ్రాయిల్ అను నేను పదవ తరగతి మార్కులిస్టులు **నెం.0269995** మరియు ఐటిఐ నెం. **WG04/FI/004/02** గల మార్కుల లిస్టులు కలవు మా ఇంటి దగ్గర నుండి జిరాక్స్ నిమిత్తం కొవ్వూరు వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు ఫోన్ నెంబరుకు తెలియచేయగలరు.

దున్నా వెంకటరావు
S/o.ఇశ్రాయిల్ , డోర్ నెం.3-169,
SC కాలనీ, పశివేదల గ్రామం,
కొవ్వూరు మండలం,తూర్పుగోదావరి జిల్లా
సెల్.9014631275

పాస్‌పోర్టు పోయినది

నిడదవోలు మండలం, శింగవరం గ్రామం, డో.నెం. 1-113, కాపురస్తురాలు, **యారసాని కుమారి భర్త: యారసాని రాము** అను నాయొక్క **పాస్‌పోర్టు నెం.S5318521** ది.25-07-2025వ తేదీన జిరాక్స్ తీయించుకొను నిమిత్తం శింగవరం గ్రామం నుండి నిడదవోలు వచ్చుచుండగా దారి మార్గంలో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.

యారసాని కుమారి భర్త:యారసాని రాము
ఫోన్: 9030477244

IN THE COURT OF THE A.P. CO-OPERATIVE TRIBUNAL AT VIJAYAWADA

O.A.No.67/2018

Between :
Smt Putta Sri Sarada Lalitha Prabha Sundari ...... Petitioner
And
R4: Smt Satti Lakshmi Teja
W/o Karri Sarada Krishna Kapil,
Kakinada, E.G. District. ..... Respondent

పై నెంబరు గల అప్పీలులో పిటిషనరు అయినటువంటి శ్రీమతి పుట్టా శ్రీ శారద లలిత ప్రభా సుందరి అను వారు శ్రీమతి సత్తి లక్ష్మి తేజ అయినటు వంటి మిమ్ములను నాలుగవ ప్రతివాదిగా చూపించి పై కోర్టులో అప్పీలు దాఖలు చేసియున్నారు. సదరు శ్రీ కోర్టు వారు ఎన్ని సమన్లు పంపినను అందుకొనక మీరు కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారు సమన్లు పత్రికా ముఖంగా జారీ చేయమని ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు ది. 11-08-2025 వ తేదీన ఉదయం 10.30 గం.లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగాగానీ లేదా ప్లీడరు గారి ద్వారాగానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేనిచో పైనంబరు గల అప్పీలును మీపరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా: 11-08-2025
M.PARAMESWARA RAO, Bcom, LL.B.,
Advocate, # 31-15-11, Katuri Vari Street
Machavaram Down, Vijayawada-520004
Cell : 9390606066.

సదుపాయల కల్పనే ధ్యేయం

ప్రజాశక్తి -కరప

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ఎన్నికల్లో కూటమి ఘన విషయం సాధించిందని రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ అన్నారు. శుక్రవారం రూరల్ పండూరు వాటర్ ఫిల్టర్ యూనిట్‌ను ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించి ప్రజలకు మంచినీరు కూడా అందకుండా చేసిందన్నారు. పండూరులో నీటిని పూర్తిగా తొలగించి, కొత్త నీరు తీసుకుని రావాలని ఆదేశించారు.

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో

O.S. No. 856/2023

Between:
Kada Gangaraju ***...Plaintiff***
AND
Mangam Annavaram ***...Defendant***

Defendant:
Mangam Annavaram,
W/o. Maniyya, D.No. 2-5,
Raghavendra Nagar, Yendapalli,
U.Kothapalli Mandal.

యిందలి పై నెంబరు దావా గ్రంధమున మహారాజశ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు సమన్లు జారీ చేయించియున్నప్పటికిన్నీ ఉద్దేశ్యపూర్వ కముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు ది. **12-8-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మహారాజశ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరు కావలయును. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

N.S.R.N.CHOWDARY
P.MANGADEVI
Advocates, Kakinada
Cell: 9848222565

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 1047/2024

Between:
Md.జమీల్ అస్గర్ -వాది
మరియు
ది కమిషనరు, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, కాకినాడ, వగైరాలు -ప్రతివాద్లు

To:
D-5: వాడకట్టు వెంకటరావు, S/o. లేటు వెంకట నారాయణ, బిజినెస్, డో.నెం. 29-9-18, మందపాటి వారి వీధి, కాకినాడ.

పై నెంబరు దావాలో 5వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 18-08-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Md.AHMED ALI
Md.NASIRUDDIN
Advocate, Kakinada
Cell: 9848403336

IN THE COURT OF THE IV ADDITIONAL CIVIL JUDGE(JUNIOR DIVISION) AT KAKINADA

OS.No.555/2025

Between:-
Penkey Sathibabu
and another **...Plaintiffs**
And
Datla Butchi Venkata Satya Manikantha Varma
and Others **...Defendants**
To.
1. Datla Butchi Venkata Satya Manikantha varma, S/o.Venkata Rama Krishnam Raju, Business, R/o.D.No.5-181,Komaragiripatnam Village, Allavaram Mandal, Dr.Br.Ambedkar Konasima Dist.

పై నెంబరు దావా మరియు I.A.423/2025 పిటీషన్‌లో 1వ ప్రతివాది/రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్సు/నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీకోర్టువారు మీహాజరు నిమిత్తం **ది.07-08-2025** తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేని ఎడల పై దావా/పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం)
జి.యస్.ప్రభాకరరావు,జి.వి.లక్ష్మి
అడ్వకేట్స్,డో.నెం.67-1-43/3,అశోక్‌నగర్, కాకినాడ, సెల్.9441712729

In the Court of the II Additional Junior Civil Judge at Kakinada

F.D.I.A. No. 1/2024 in
O.S. No. 933/2021

Between:
Chekka Apparao ***...Petitioner/ Plaintiff***
AND
Pothabathula Nagalakshmi ***...Respondent/ Defendant***

To:
Pothabathula Nagalakshmi, W/o. Chinna, R/o. Block No. G-2, Rajiv Gruhakalpa Apartment,Parlopeta, Kakinada.

పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటిషన్‌లో రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 21-08-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై ఫైనల్ డిక్రీ పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఎం.మోహన్‌కుమార్
అడ్వకేట్ అండ్ నోటరీ
డోర్ నెం.9-285, గోపికృష్ణ కాలనీ,
తూరంగి, కాకినాడ రూరల్
సెల్: 9989154470

మల్బరీ తోటల పరిశీలన

గొల్లప్రోలు : మల్బరీ రైతులు నాసిరకం విత్తనాలతో నష్టపోకుండా త్వరలో మైసూర్ సెంట్రల్ సిల్క్ బోర్డ్ అభివృద్ధి చేసిన టిటి 21, టిటి 56 రకం విత్తనాలను రైతులకు అందుబాటులోనికి తీసుకొస్తామని మైసూర్ సెంట్రల్ సిల్క్ బోర్డ్ డైరెక్టర్ గాంధీదాస్ తెలిపారు. శుక్రవారం మండలంలోని చేబ్రోలు దుర్గాడ గ్రామాల్లోని సెంట్రల్ సిల్క్ బోర్డ్ సైంటిస్టులు జి.మల్లికార్జున, మురళి, బి.వజ్రమ్మ, టీమ్ సిల్క్ బోర్డు డైరెక్టర్‌తో కలిసి మల్బరీ తోటలు పట్టుపురుగుల షెడ్లను పరిశీలించారు.

మహాజన సభ నోటీసు

కృషివల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ మహాజనసభ ది. 03-09-2025 బుధవారం మధ్యాహ్నం 03:00 గంటలకు అంబాజీపేట మన కార్యాలయం డోర్ నెంబర్ 1-144/1 (ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనం పైన) నందు నిర్వహించుటకు నిర్ణయం జరిగినది. కావున మన కంపెనీ డైరెక్టర్లు, షేర్ హెూల్డర్స్ మహాజన సభకు విచ్చేయవలసిందిగా కోరి ప్రార్థించుచున్నాము.

అంబాజీపేట,
01-08-2025.

ఛైర్మన్
శ్రీ గణపతి వీర రాఘవులు

కృషివల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, అంబాజీపేట
డోర్ నెంబర్ 1-144/1 అంబాజీపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా.